సింహ రాశి లో గురు గ్రహ సంచారం - ద్వాదశ రాశి ఫలితాలు

మేషం - ఆధ్యాత్మికత వైపు ఆసక్తి కలుగుతుంది. ఇంట్లో శుభ కార్యాలు నిర్వహిస్తారు.

సంతానానికి సంబంధించి మంచి అబివృద్ధి ఉంటుంది, వారి యొక్క ఎదుగుదల మీకు సంతోషాన్ని కలిగిస్తుంది.

క్రియేటివ్ ఫీల్డ్ లో పని చేసే వారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

మీకు కావలసిన వారి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

ప్రోమోషన్ల కొరకు ఎదురుచూస్తున్న వారికి శుభ ఫలితాలు కలుగుతాయి.

ఉదర సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కలదు.

వీలైంత వరకు దూర ప్రాంత ప్రయాణాలు చేయకపోవడం మంచిది

మీ కింది ఉద్యోగస్తుల వలన చికాకులు ఉంటాయి.

స్పెక్యులేషన్ లు లాభించినప్పటికి అత్యుత్సాహం వలన దెబ్బ తినే అవకాశం కలదు, ఈ విషయం లో జాగ్రత్త గా వ్యవహరించాలి

కొన్ని సందర్భాలలో అనుకొన్న విధం గా మీ అభిప్రాయాలను నిర్భయం గా చెప్పలేక సమస్యలు తెచ్చుకొంటారు. మానసిక ఆందోళన ఉంటుంది

సాధువులకు, పూజాది కార్యక్రమాలు నిర్వహించే వారికి శక్తి కొలది గౌరవించడం

విష్ణు సహస్రనామ పారాయణ, గురు స్తోత్రాలు చదవడం

మీ ఆర్థిక సమస్యలు ఇతరులతో చర్చించక పోవడం మంచిది

వృషభం - నూతన గృహం లేక నూతన వాహనం కొనుగోలు చేస్తారు.

మీ పై అధికారులతో మంచి సఖ్యత నెలకొంటుంది

నూతన పరిచయాలు లాభిస్తాయి.

ఆర్థిక వ్యవహారాలలో మీ కుటుంబం లోని వారి సహకారం లభిస్తుంది.

స్తిరాస్తి కొనుగోలు అమ్మకాల వ్యవహారాలూ అనుకూలిస్తాయి.

తల్లి యొక్క ఆరోగ్య విషయం కొంత ఆందోళన కలిగిస్తుంది

కుటుంబ వ్యవహారాలలో చికాకులు తలెత్తుతాయి, కుటుంబం లో చోటు చేసుకొనే కొన్ని విషయాలు మీలో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయి.

ఖరీదైన వస్తువుల విషయం లో కొంత జాగ్రత్త వహించవలసి ఉంటుంది

చెడు ఆలోచనలు రాకుండా ప్రశాంతం గా ఉండడం ,

శెనగలు ని ఏదైనా గుళ్ళో దానమివ్వడం.

శివుడిని, దుర్గా దేవిని పూజించడం మంచిది

**మిథునం -** నూతన పరిచయాల వలన లాభ పడతారు

క్లిష్ట సమస్యలని సైతం ఓర్పు తో అర్థం చేసుకొని ఒక అవగాహన తో ముందుకు వెళతారు

పాత పరిచయాలు మళ్ళీ పునరుద్ధరించుకొంటారు

మాటలు వృత్తి గా ఉన్నవారికి అనుకూల సమయం

మీ సహోద్యోగుల సహాయసహకారాలు మీకు ఆనందాన్ని కలిగిస్తాయి.

అవివాహితులకు వివాహ యోగం.

వీలైనంత వరకు ప్రయాణాలు చేయకపోవడం మంచిది. నోరుజారి ఏదైనా మాట్లాడితే దాని వలన లేని పోనీ సమస్యలు వస్తాయి.

సోదరీసోదరులతో ఉన్నమనస్పర్ధలు సావదానం గా కూర్చొని మాట్లాడుకొంటే పరిష్కారమవుతాయి.

అన్ని సందర్భాలలో అదృష్టం కలసిరాదు.

అమ్మవారిని పూజించడం , చిన్న పిల్లలకి ఆడపిల్లల కి పండ్లు తీపి పదార్థాలు పంచడం

విష్ణు సహస్రనామ పారాయణం, కనీసం బుధవారం, శుక్రవారం అయినా చేయడం

గురువారం రోజు అన్న దానం చేయడం

**కర్కాటకం -** అందరిలో మీ పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆర్థికం గా కలసి వస్తుంది. మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

సంతానం విషయం లో సుఖ సంతోషాలు కలుగుతాయి.

మీ శ్రమ కి తోడు అదృష్టం కూడా కలసి వస్తుంది.

చేస్తున్న వృత్తి లో మరిన్ని మెళుకువలు నేర్చుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి, దీనివలన మీకు ముందు ముందు మంచి అభివృద్ధి కూడా ఉంటుంది.

ఒక ప్రణాళిక బద్దం గా వెళితే ఆర్థిక సమస్యలని సైతం అధిగమిస్తారు, గతం లో చేసిన అప్పులు కూడా తీరే అవకాశం కలదు.

ఇగో సమస్యలు వలన బందు వర్గం తో సంబంధ బాంధవ్యాలు దెబ్బ తినే అవకాశం కలదు

కళ్ళకి ,పళ్ళ కి సంబంధించిన అనారోగ్య సమస్యలు కలుగుతాయి.

కుటుంబం లోని పెద్దవారి తో మనస్పర్థలు ఏర్పడతాయి. మీరు ఎంత ప్రయత్నించిన మీ మాటల వలన ఎటువంటి ప్రభావం ఉండదు.

పసుపు రంగు వస్త్రాలు సాధువులకు/సన్యాసులకు/పూజాది క్రతువులు నిర్వహించే వారికి కాని దానం చేయడం మంచిది

పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయదర్శనం చేయడం

అవకాశం ఉంటె నదీ స్నానమాచరించడం మంచిది

సింహం-శుభకార్యాలు నివహిస్తారు

తీర్థయాత్రలు చేస్తారు, దైవ చింతన ఆధ్యాత్మిక ధోరణి పెరుగుతుంది.

కుటుంబ వ్యవహారాల లో అనుకూల ఫలితాలు .

ఉదర సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.

పాజిటివ్ దృక్పథం తో ముందుకు సాగితే గతం లో మీరు చేయలేము అనుకోని వదిలేసిన పనులను సైతం విజయవంతం గా నిర్వహించగలరు, అవి సాధించడానికి గల మార్గాలు కూడా సులభతరమవుతాయి.

క్రమశిక్షణ అలవరచుకొంటే మంచి ఫలితాలు కలుగుతాయి.

విద్యార్థులు శ్రమించక పోతే అనుకొన్న ఫలితాలు సాధించలేరు .

భవిష్యత్ ప్రణాలికలు రూపొందించడం లో విజయం సాధించలేరు.

గోవు కి ఆహారం తినిపించడం.  మీ పట్ల  అయిష్టత, కోపంతో ఉన్న వారిని సైతం స్నేహపూర్వకం గా చూడడం.

కష్టం లో ఉన్న బీద వారికి సహాయం చేయడం

శివాలయానికి తరచూ వెళ్ళడం

గురువారం రోజు పసుపు కొమ్ములు దేవాలయం లో ఇవ్వడం

పసుపు వస్త్రాలు ధరించడం మంచిది

కన్య - మీ లోని శక్తి ని మీరు తెలుసుకొని ముందడుగు వేసి మంచి ఫలితాలు సాదిస్తారు

ప్రయాణాలలో ఏర్పడే నూతన పరిచయాలు లాభిస్తాయి.

స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి.

మీ పై అధికారులతో కొంత వాగ్వివాదాలు చోటు చేసుకొంటాయి, దీని ప్రభావం వలన ప్రతికూల వాతావరణం ఏర్పడుతుంది

గతం లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి అనుకూల సమయం.

నూతన పరిచయాల విషయం లో కొద్దిగా జాగ్రత్త గా వ్యవహరించాలి మరింత చొరవతో మెలగడం శ్రేయస్కరం కాదు, దీనికి మీకంటూ కొన్ని హద్దులు పెట్టుకోవడం మంచిది.

జీవిత భాగస్వామి కి అనారోగ్య సూచన, మెడికల్ ఖర్చులు అధికమవుతాయి.

మీలో ఏదో తెలీని  ఆందోళన అనుమానాలు, మీ ఎదుగుదలకి ఆటంకాలు అవుతాయి.

గురువులు, సాధువులు మఠాదిపతుల, విద్య నేర్పించిన గురువులు యొక్క సేవా కార్యక్రమాలలో చేతనైన సహాయం చేయడం

అయిదు సోమవారాలు శివుని కి అభిషేకం చేయడం

తండ్రి ని మరియు గురువు ని సేవించడం సత్సంబంధం తో మెలగడం  మంచిది.

తుల - ఉద్యోగం లో మార్పులు మీ మంచికే.

స్నేహితులు సన్నిహితుల సహాయ సహకారాలు అందుతాయి.  అలాగే ఇతరులు మీ సలహాలు స్వీకరిస్తారు.

ఆర్థికం గా అన్ని విధాల కలసి వస్తుంది నలుగురితో కలిసి చేసే పనులలో మీరు ముఖ్య పాత్ర పోషిస్తారు.

చాల ఓర్పు తో కొన్ని భాద్యతలు నిర్వహిస్తారు.

సోదరీసోదరులతో సఖ్యత చెడుతుంది,వీటిని సరిదిద్దడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు.

మీ పై అధికారులతో మాట పట్టింపులు రావచ్చు.

రావి చెట్టు కి, అత్తి చెట్టు కి నీరు సమర్పించి సేవించడం

లక్ష్మీ స్తోత్రాలు ప్రతి నిత్యం పటించడం మంచిది.

వృశ్చికం - వ్యాపార లావాదేవీలు లాభదాయకం గా సాగుతాయి

వైవాహిక జీవితం ఆనందం గా ఉంటుంది.

వృత్తి లో ఎదుగుదల కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి, వచ్చిన అవకాశాలని జారవిడుచుకోకుండా చెజ్జికించుకొని మీ వైపు నుండి ప్రయత్నిస్తే మరిన్ని మంచి ఫలితాలు కలుగుతాయి.

సంఘుసేవా కార్యక్రమాలు దాన ధర్మాలు మీకు మరింత ఆనందాన్ని కలిగిస్తాయి ,అందరి దృష్టి ని ఆకర్షిస్తారు.

గతం లో ఆగిపోయిన కొన్ని ముఖ్యమైన లక్ష్యాల వైపు మళ్ళీ ముందడుగు వేస్తారు, వాటి కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మీ తలకి మించన బాధ్యతలని తీసుకోకపోవడం మంచిది.

ఆలోచించకుండా తీసుకొనే నిర్ణయాల  వలన సమస్యలు ఎదురుకొంటారు.

కొన్ని సందర్భాలలో ఆత్మస్థైర్యం కోల్పోతారు.

దేవాలయాలలో మీ శక్తి కొలది సేవా కార్యక్రమాలు, దాన ధర్మాలు నిర్వహించడం

బాదం పప్పు ని   దేవాలయం లో పంచడం

నెలకొకసారి ప్రవహించే నదిలో బియ్యం వదలడం

మంగళ వారం రోజు కుజ స్తోత్రాలు పటించడం

శాఖాహారం మటుకే తీసుకోవడం

వీలైనన్ని సార్లు దేవాలయ దర్సనం చేయడం మంచిది.

**ధనుస్సు -** దూర ప్రాంత ప్రయాణాలు కలసి వస్తాయి

సంఘం లో పేరు కలిగిన వ్యక్తులకి మంచి సమయం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి

కోర్టు వ్యవహారాలు పరిష్కారమవుతాయి

మానసిక చింతన కూడా తగ్గుతుంది

కొత్త విషయాలు తెలుసుకోవడానికి, నేర్చుకోవడానికి మంచి సమయం

వృత్తి కి సంబంధించి మంచి అవకాశాలు లభిస్తాయి.

పెద్దల సహాయ సహకారాలు లభిస్తాయి.

దైవకార్యాల నిమిత్తం ధనం ఖర్చు చేస్తారు.

శత్రువులు మిమ్మల్ని అన్ని విధాలా దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తారు.

తండ్రి కి సంబంధించిన ఖర్చులు తప్పవు.

మద్యం, మాంసం అలవాటు ఉన్నవారు వాటి జోలికి అస్సలు వెల్ల కూడదు , వాటిని వెంటనే మానివేయడం మంచిది.

ప్రవహించే నీటి లో బియ్యం వదలడం మంచిది

మహా గణపతి ని గరిక తో పూజించడం, శివునికి అభిషేకాలు నిర్వహించడం,

శుక్రవారం రోజు ఎర్రని దుంప కూరలు గుళ్ళో దానం ఇవ్వడం మంచిది

**మకరం -** అనుకోని విధం గా లాభాలు చేకూరుతాయి

సమస్యలతో మీ దగ్గరకి వచ్చిన వారికి మీకు చేతనైన సహాయం అందిస్తారు.

మీరు పడే కష్టానికి ప్రతిఫలం దొరుకుతుంది.

జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక లాభం చేకూరుతుంది.

కొన్ని విషయాలలో ఎటు తేల్చుకోలేక నిస్సహాయత కి లోనవుతారు.

మీరు తీసుకొన్న ముఖ్యమైన నిర్ణయాలు మంచి ఫలితాలనివ్వవు.

మానసిక ఆందోళనలు అధిగమించడానికి ప్రయత్నించాలి, అవసరమైతే ఇతరుల సహాయం తీసుకోవడానికి వెనకాడకూడదు.

కర్పూరం, ఉల్లగడ్డలు, నెయ్యి వీటిని ఏదైనా దేవాలయం లో దానమివ్వడం.

కుటుంబ సభ్యులతో కలసి నవగ్రహాలు ఉన్న ఆలయాని కి వెళ్ళి పూజలు నిర్వహించడం

శివుని శక్తి కొలది పూజించడం

**కుంభం -** జాయింటు వెంచర్స్ కలసి వస్తాయి

వృత్తి రీత్యా మీరు మీ పై అధికారులతో మీ మాటల ద్వారా సంబందిత విషయాలలో మీ మాటలతో మెప్పించి ఒప్పిస్తారు. అనుకొన్న పనులు సాధించగలుగుతారు.

ప్రముఖుల తో పరిచయాలు ఏర్పడతాయి.

ఇంట్లో శుభకార్యాలు నిర్వహిస్తారు.

అందరితో సత్సంబంధాలు నెలకొంటాయి.

మాట జారకుండా జాగ్రత్త పడండి.

లీగల్ వ్యవహారాలు ఎదురుకోవడం లో కొంత శ్రమించవలసి ఉంటుంది.

కుటుంబం లో అనుకోని ఖర్చులు తలెత్తుతాయి.

పరమ శివుడిని మీ శక్తి కొద్ది పూజించడం

శాఖాహారిగా ఉండడం,శని గుడి కి వెళ్ళడం

ఇంటి పురోహితులకు వస్త్రాలు ఇవ్వడం మంచిది.

**మీనం -** మీరు ఎంత శ్రమిస్తే అంత మంచి ఫలితాలు కలుగుతాయి.

రుణాలు చేయవలసిన అవసరం వస్తుంది.

లిటిగేషన్ వ్యవహారాలలో విజయం సాదిస్తారు.

సర్వీస్ రంగం లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

ఇతరులకి మీ బలం ప్రదర్శించడం లో ఏ మాత్రం ఆత్మ విశ్వాసం కోల్పోరు.

కొన్ని సందర్భాలలో ఏమి ఆశించకుండా పనులు నిర్వహించడం మీకే మంచిది.

మీరు పని చేసే దగ్గర మీ వ్యవహార శైలి అందరిని ఆకట్టు కొంటుంది.

వివాహం కొరకు ఎదురుచూసే వారికి మరింత ఆలస్యం అయ్యే అవకాశం కలదు.

పెద్ద పెద్ద వ్యవహారాలలో ఆచి తూచి అడుగువేయడం మంచిది, లేదంటే ఇబ్బందులు ఎదురుకోవలసి ఉంటుంది.

నిద్రలేమి, కాళ్ళ నొప్పులు వంటి సమస్యలు బాధిస్తాయి

దుస్తులు, గంధం వీటిని దేవాలయం లోని పూజారికి దానమివ్వడం మంచిది.

దేవాలయాలు శుభ్రం చేసే విధి లో మీరు కూడా పాల్గొనడం.

విష్ణు సహస్రనామ పారాయణం చేయడం, వెంకటేశ్వర స్వామి ని పూజించడం.

ఇతరుల దగర నుండి ఎటువంటి బహుమతులు కూడా తీసుకోకపోవడం మంచిది.